




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 58 | బుధవారం 26 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 58 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 26 WEDNESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## ప్రజలే ఫస్ట్... ఇదే మన విధానం

### జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి : రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గత తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని, ఆ నష్టాన్ని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో జరిగిన తొలిరోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ల పనితీరు ప్రజలపై శాశ్వతమైన ప్రభావం చూపుతుందని, వారి పనితీరును నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.ప్రజా సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలకు గౌరవంగా అందించాలని, ప్రతి అధికారి 'ప్రజలే ఫస్ట్' అనే విధానంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న 22 రకాల సేవలకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నామని, ఈ ప్రభుత్వం తమ కోసమే పనిచేస్తోందనే నమ్మకం ప్రజల్లో కలిగించాలని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2047 ఒక



దిక్సూచిలాంటిదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయం వరకు ప్రణాళికలు ఉండాలని, జిల్లాలో కలెక్టర్ విజన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని, వాటిని రెండేళ్లలో పూర్తి చేయాలని, పర్యావరణ అనుమతుల కోసం కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు.ప్రజల ఆమోదం పొందేలా పాలన ఉండాలని, గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం కారణంగా ప్రజల్లో అసహనం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ రావడానికి ఇదే కారణమని, ప్రజలు కూటమి ప్రభుత్వ ంపై ఎక్కువ ఆశలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం ఉండాలని, అప్పులతో చేస్తే అవి స్థిరంగా ఉండవని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసిం దని, వాటిని తీర్చడానికి వడ్డీలు కట్టాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలని, మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబ డులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళుతున్నామని, పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకు న్నామని ఆయన తెలిపారు.జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలని, పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలని నిర్దేశించారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తామని, శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దని, గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కు పాదం మోపాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారు.

## ఐటీ, అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం: మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు.విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయ-అభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటీ కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే ఉమెన్ రాక్ ఐటీ (డబ్ల్యూఆర్ఐటీ), అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్ధతునిచ్చే ఫైండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ద ఫీచర్(ఎఫ్‌వైఐఎఫ్) వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేడ్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీశ్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఆస్తిపన్ను చెల్లింపుదారులకు బంపర్ ఆఫర్..! జీవో జారీ..




అమరావతి : ఏపీలో ఆస్తిపన్ను బకాయిలు భారీగా పేరుకుపోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో బకాయిల వసూళ్ల కోసం ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఓ ఆఫర్ ప్రకటించింది. ఇప్పటికే ఆస్తిపన్ను బకాయిలు ఉన్న వారికి గతంలో ఇచ్చినంత కాకపోయినా అందులో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ మేరకు పన్ను చెల్లింపుదారులకు ఊరట దక్కబోతోంది. ఏపీలో ఆస్తిపన్ను బకాయిలపై గత రెండేళ్లుగా ప్రతీ ఏటా మార్చి నెల ఆరంభంలోనే వడ్డీ మాఫీ ప్రకటిస్తున్నారు. దీంతో జనం కూడా ఈ వడ్డీ రాయితీ కోసం ఈసారి కూడా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం ఈసారి పూర్తి వడ్డీ మాఫీ కాకుండా అందులో 50 శాతం మాఫీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 50 శాతం వడ్డీ రాయితీ చేస్తున్నట్లు ఇవాళ ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారు ఈ 50 శాతం వడ్డీ రాయితీతో పన్ను చెల్లించేందుకు వీలు కలుగుతోంది.రాష్ట్రంలో ఇప్పటివరకూ పాత బకాయిలతో సహా రూ.2341.78 కోట్లు ఆస్తిపన్ను వసూళ్లు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటివరకూ కేవలం రూ.1525.91 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దీంతో ప్రభుత్వం చేసేది లేక ఇక వడ్డీ మాఫీ చేస్తేనే బెటర్ అన్న ఆలోచనకు వచ్చింది. గతంలోలా పూర్తి వడ్డీ మాఫీ కాకుండా 50 శాతం మాత్రమే వడ్డీ మాఫీ చేయడంతో ఆ మేరకు బకాయిలు వసూలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్చి 31లోపు లేదా ఆ రోజు వరకూ పూర్తి బకాయి కట్టే వారికి ఈ 50 శాతం వడ్డీ మాఫీ ఆఫర్ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఇప్పటికే ఆస్తిపన్ను వడ్డీతో సహా చెల్లించిన వారికి వచ్చే ఏడాది పన్నులో ఈ రాయితీని డిస్కౌంట్ చేస్తామని కూడా ప్రభుత్వం తెలిపింది.

## విడదల రజినీకి బిగుస్తున్న ఉచ్చు..

### వెలుగులోకి సంచలన విషయాలు



అమరావతి: శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమాని నుండి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి వైసిపి నాయకురాలు విడదల రజనీపై సిఐడి కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇక ఈ కేసులో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు విడదల రజినీ మెడకు ఉచ్చు బిగుస్తుంది అన్న సంకేతాలను ఇస్తోంది. ఈ కేసులో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను నిందితుడిగా చేర్చడంతో తాజాగా ఆయన ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం కీలకంగా మారింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కి జాషువా ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇక అందులో ఆయన విడదల రజిని గురించి అనేక కీలక విషయాలను వెల్లడించారు.2019 జూన్ 24వ తేదీ నుండి 2021 ఆగస్టు 24వ తేదీ వరకు తాను రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా గుంటూరుకు పని చేశానని జాషువా పేర్కొన్నారు. అప్పుడు చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని తమ కార్యాలయానికి వచ్చి శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ పైన లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అక్రమ మైనింగ్ చేస్తోందని, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ఎగవేస్తోందని, దీనిపైన తగిన చర్యలు తీసుకోవాలని విడదల రజిని కోరారని ఆయన తెలిపారు. విడదల రజిని చేసిన ఆరోపణల పైన ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో తాను ప్రాథమికంగా రహస్య విచారణ చేయించారని పేర్కొన్నారు.అయితే స్టోన్ క్రషర్ యాజమాన్యం నాటి టిడిపి నేతకు చెందిన సానుభూతిప రులదని వారితో విడదల రజనీకి రాజకీయ శత్రుత్వం ఉండడం వల్ల ఆమె తమ పైన ఒత్తిడి తెచ్చారన్నారు. నాడు రజిని ఫిర్యాదు మేరకు తాము తనిఖీలు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అయితే విడదల రజని తమకు చేసిన ఫిర్యాదుకు సంబంధించిన ముఖ్యమైన పత్రాలు కార్యాల యం నుంచి మాయమయ్యాయని ఆయన పేర్కొన్నారు.ఇక విజిలెన్స్ ఫైల్స్ కూడా ట్యాంపరింగ్ చేసి కొన్నింటిని తొలగించినట్టుగా జాషువా తెలిపారు. ఇక తాజాగా జాషువా ఇచ్చిన లిఖితపూర్వకమైన స్టేట్మెంట్ తో విడదల రజిని మెడకు ఉచ్చు బిగిసినట్టుగా తెలుస్తుంది. మరి ఈ వ్యవహారంలో ముందు ముందు ఏం జరగబోతుందో తెలియాల్సి ఉంది.

## పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి నన్ను పిలవలేదు: వైసీపీ ఎంపీ తనూజా రాణి



అమరావతి: ఇటీవల పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడం తెలిసిందే. కూటమి ఎంపీల విజ్ఞప్తితో అరకు ఆర్గానిక్ కాఫీ స్టాల్ ఏర్పాటుకు లోక్ సభ స్పీకర్ అనుమతి ఇచ్చారు. కొన్నిరోజుల కిందటే ఈ కాఫీ స్టాల్ ప్రారంభమైంది.అయితే, పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని వైసీపీ ఎంపీ తనూజా రాణి అంటున్నారు. అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి తనను పిలవలేదని ఆమె ఆరోపించారు. అరకు నియోజకవర్గ ఎంపీనైన తనను పిలవకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది కచ్చితంగా తనను అవమానించడమేనని తనూజా రాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సిన కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని, దీనిపై లోక్ సభ స్పీకర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఒక ఎంపీగా ఉన్న తననే పట్టించుకోని నేతలు ఇక ప్రజలను ఏం పట్టించుకుంటారని తనూజా రాణి విమర్శించారు.

## దేనికైనా సిద్ధంగా ఉన్నా: కాకాణి గోవర్ధన్



అమరావతి: తాటిపర్తిలో క్వార్ట్జ్ అక్రమ రవాణా అభియోగాల నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటి వరకు తనపై ఆరు కేసులు నమోదయ్యాయని, నిన్న మరో కేసు పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే తన గళాన్ని వినిపిస్తున్నానని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే కేసులు పెడుతున్నారని కాకాణి మండిపడ్డారు. ఏదో ఒక రకంగా తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. తాజాగా క్వార్ట్జ్ కి సంబంధించి కేసు పెట్టారని దుయ్యబట్టారు. తాను తప్పు చేయలేదని... దేనికైనా సిద్ధంగానే ఉన్నానని చెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

# ప్రభుత్వ పథకాలు పొందాలంటే యూనిక్ నెంబర్ తప్పనిసరి



రాయల్ జర్నలిజం (కాకుమాను) రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు యూనిక్ నెంబర్ ను తప్పనిసరిగా పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె కిరణమై రైతులను కోరారు.మండల పరిధిలోని గరికపాడు,బోడి పాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్ మై మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఒక విశిష్ట సంఖ్య జారీ చేసే నమోదు ప్రక్రియ జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు మండలంలో 9594 మంది రైతులు నమోదు చేసుకుంటాం పూర్తయినది. అనగా ఇందులో 6211 మంది మాత్రమే పిఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారు ( 65.4%) ఇంకా 3351 మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉన్నది అన్నారు కావున వెంటనే నమోదు చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు.

కొంతమంది రైతులు పీఎం కిసాన్ రెగ్యులగ్ గా వారి ఖాతాల్లో జమ అవుతున్నది. కనుక ఫార్మర్ రిజిస్టర్లో నమోదు అవసరం లేదు అని భావిస్తున్నట్లు గా తెలియవచ్చినది అయితే వారు కూడా వెంటనే సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తమ వివరాలను కేంద్ర ప్రభుత్వం జారీ చేసే రైతు ఐడి నంబర్ 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందాలనిఅంతేకాకుండా( మినుము,-7400/-) (పెసర-8682/-),( సెనగ-5650/-) పండించిన రైతులు ఆయా గ్రామ రైతు సేవా కేంద్రాల యందు అమ్మదలుచుకున్నవారు వెంటనే ఆయా గ్రామ ఆర్ఎస్కే సిబ్బందిని సంప్రదించి పైన పేర్కొన్న పంటలు వేసిన రైతులు వారి వివరాలు ఈక్రాప్ జాబితాలో ఉన్నట్లు అయితే వారు మాత్రమే వారి పంటల ఉత్పత్తులను ప్రభుత్వం వారు కొనుగోలు చేస్తారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వి ఏ ఏ లు వినోద్ , సౌమ్య మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# మూడు నెలల హుండీ ఆదాయం రూ 4,01,828



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధి గ్రామం కొండపాటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళజరగనున్న నేపథ్యంలో మూడు నెలల వ్యవధిలో ఉండి లెక్కింపు బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం గోపి అధ్యక్షతన లెక్కించారు. ఈ మూడు నెలల నుండి ఆదాయం రాబడి నాలుగు లక్షల 1828 లభించిందని ఆలయ ఈవో బి సురేష్ బాబు తెలిపారు. ఏప్రిల్ 22న జరుగు తిరునాళ్ల మహోత్సవానికి ఏర్పాటు జరుగుతున్నట్లు ఆయన వివరించారు. ఈ తిరుణాల మహోత్సవానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యర్రాకుల దానయ్య, పొన్నం శ్రీనివాసరావు, గింజుపల్లి నవీన్, కె భాస్కర్ రావు, బాపారావు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి కెమెరా విరాళం




**తిరుమల** రాయల్ జర్నలిజం నెల్లూరుకు చెందిన వంశీరామ్ బిల్డర్స్ అధినేత వంశీరామ్ సుబ్బారెడ్డి మంగళవారం నాడు, రూ.8.84 లక్షలు విలువైన కెనాన్ డిజిటల్ మిర్రర్ లెస్ కెమెరా, లెన్సులను టీటీడీకి విరాళంగా అందించారు. దాత తరపున టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవోకు కెమెరా, లెన్సులను అందజేశారు.

# రైతు కోసమే..!



పెంటపాడు,రాయల్ జర్నలిజం: రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాలు సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరుగుతుందని అన్నారు. అలాగే కోత దశకు వచ్చిన వరి పొలాలు 80 శాతం గింజలు గట్టిపడిన తరువాత కోత కోసి రెండు రోజులు పనలు ఆరబెట్టి 17 శాతం తేమ వచ్చినా తరువాత రైతు సేవా కేంద్రాలకు రైతులు ధాన్యమును తీసుకురావాలని అన్నారు. పి ఎం డి ఎస్ నవధాన్యాలు సాగుకు సంబంధించి పచ్చి రొట్ట పైరు విత్తనాలును 10 కేజీలు ప్యాకెట్లు రూ.700 లు చొప్పున రైతులకు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. రబీ సాగు కోత కోయక ముందు పచ్చి రొట్ట విత్తనాలను చిమ్మాలన్నారు. తద్వారా భూమి సారవంతంమై అభివృద్ధి చెంది కార్బన్ శాతం పెరిగి పంట దిగుబడి బాగా వస్తుంది అన్నారు. ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి రైతులు పలు సమస్యలను వివరించారు. చిరిగిన గోనే సంచులు ఎక్కువగా వస్తున్నయని వాటి వల్ల ఇబ్బంది కలుగుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులు వద్ద నుండి వచ్చే సంచులకు నంబర్లు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన సంచులకు నెంబర్లు ఇవ్వడం వలన వాటి స్థానంలో తిరిగి కొత్త సంచులను తీసుకోవటం జరుగుతుందని అన్నారు. పెంటపాడులో ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ముదునూరుపాడుగ్రామం వద్ద రైతులు కోసిన వరి పొలాలు ఎక్సెల్ పది రకం ధాన్యమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. సందర్భంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యమును అమ్ముకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని అన్ని రకముల ధాన్యమును కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌశల్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, ఏవో కె.పార్థసారథి, తహశీల్దార్ సీతారత్నం, ఎంపిడిఓ, ఎం ఎల్ ఓ రవి, గ్రామ సర్పంచ్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కె.వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షులు ఎం.సూర్యచంద్రరావు, బాబు, ధనరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ఎన్నికల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం

## ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయితీ అధికారి లావణ్య కుమారి



విజయవాడ,(రాయల్ జర్నలిజం: ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈనెల 27న జరగనున్న ఉపసర్పంచ్ ఎన్నికలు,జరుగు గ్రామ పంచాయితీల ప్రిసైడింగ్, అధికారులు మరియు డివిజనల్ పంచాయతీ అధికారి హాజరై ఓరియంటేషన్ కార్యక్రమం లో, సూచనలు సలహాలు ఎలా నిర్వహించాలి అనే పలు అంశాలపై, డివిజనల్ పంచాయతీ అధికారి, జి ఎల్ ఎల్ వి ఎన్ రాఘవన్, మరియు జిల్లా పంచాయతీ అధికారి, సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది ఎన్టీఆర్ జిల్లాలో జి. కొండూరు మండలం కట్టుబడి పాలెం వత్సవాయి మండలం మంగొ లు, ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు, ఉప సర్పంచ్ ఎన్నిక లు ఈనెల 27వ తేదీన జరగనున్నాయని, జిల్లా పంచాయతీ అధికారి పి .లావణ్య కుమారి ప్రకటనలో తెలియజేశారు.

# పేదలకు అభయనిధి సిఎం సహాయనిధి



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 25 : వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యం భారం కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ దోహద పడుతుందని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం వ్యాప్తంగా అర్హులైన చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ బేగం కు రూ.3,00,000/-, భవనంవారి పాలెం గ్రామానికి చెందిన ఇంటూరి నాగలక్ష్మి కి రూ.1,81,877/-, కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల సీతామహాలక్ష్మి కి రూ.51,310/- , గోకరాజు నల్లిపోయిన వారి పాలెం గ్రామానికి చెందిన కేసన వెంకటేశ్వర్లు కి రూ.21,500/-, అల్లూరు గ్రామానికి చెందిన ముసలారెడ్డి గారికి రూ.15000/-, చొప్పున ఐదుగురు లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పిట్టలవానిపాలెం మండలములోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సకాలంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓ వైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోందన్నారు. ఇది పేదల ప్రభుత్వం వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు.

# మహిళలకు అండగా "శక్తి యాప్"



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 25 : శక్తి యాప్ మగువలకు అండగా,రక్షణగా ఉంటూ ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల, కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళాశాలలు, ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల




భద్రత కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత, శక్తి యాప్ ద్వారా అందించే సేవలు తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్.ఐ హరిబాబు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి మహిళ విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్ ఫోన్ లలో శక్తీ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలిసిందిగా సూచించారు. ఆపద సమయంలో ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేస్తే రక్షణ కల్పించేందుకు పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీకు రక్షణ కల్పిస్తూ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. ప్రయాణ సమయాలలో మహిళలు యాప్ ను వినియోగించి వారు వెళ్ళవలసిన ప్రదేశం కు సంబందించిన వివరాలు నమోదు చేస్తే మీ లొకేషన్ ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. మీరు వెళ్లవలసిన మార్గం కాకుండా వేరే మార్గంలోకి వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం చేరుతుందని, వెంటనే వారు మీరు ఉన్న ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు.

# పిల్లల అక్రమ రవాణా కట్టడికి కఠిన చర్యలు

- ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు.
- మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1098 హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు.
- 'మిషన్ వాత్సల్య పోర్టల్' తో 'ట్రాక్ చైల్డ్ పోర్టల్' అనుసంధానం.
- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



**ఢిల్లీ /ఏలూరు(మార్చి 25):**

ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా గత పదేళ్లలో పిల్లల అదృశ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు, పిల్లలను అపహరించిన దోషులకు శిక్షలు విధించడం, ఆచూకీ లభించిన పిల్లలకు పునరావాసం, సహాయక చర్యలపై పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నివేదించిన నేరాలపై గణాంకాల వివరాలు సేకరిస్తుందని, పోలీస్, పబ్లిక్ ఆర్డర్ భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ కింద శాంతిభద్రతల పరిరక్షణ, పిల్లల సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని కేంద్ర మంత్రి బదులిచ్చారు.హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అనుసంధానంగా ఉంటుందని, ప్రస్తుతం ఉన్న యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు అన్ని స్థాయిలలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2020లో నేషనల్ లెవల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్ అయిన క్రైమ్ మల్టీ ఏజెన్సీ సెంటర్ ను ప్రారంభించిందని, నేరాలు, నేరస్తుల సమాచారాన్ని 24%ఇ%7 ప్రాతిపదికన ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ద్వారా సేకరించి, ముఖ్యమైన నేరాల సమాచారాన్ని అంతర రాష్ట్రాల మధ్య సమన్వయానికి అనుమతిస్తుందని కేంద్ర మంత్రి వెల్లడించారు.మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను ఎదుర్కోవటానికి మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ సలహాలు జారీ చేస్తోందని, ఈ సలహాలు వెబ్‌సైట్ www.mha.gov.inలో అందుబాటులో ఉన్నాయని, అదృశ్యమైన, ఆచూకీ లభించిన పిల్లల కేసులను పరిష్కరించడంలో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోలీసులు, శిశు సంక్షేమ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డ్‌కు సాయం అందిస్తుందని, అదృశ్యమైన పిల్లల కేసుల కోసం ప్రామాణిక ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపి)ని జారీ చేసిందని, కేసుల నమోదు విషయంలో మార్గదర్శకాలను రూపొందించడం, అదృశ్యమైన పిల్లల సమస్యలపై తక్షణం స్పందించడమే లక్ష్యంగా ఎస్‌ఓపి పనిచేస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.అదృశ్యమైన నిరుపేద పిల్లలకు అత్యవసర సేవలు అందించడం కోసం మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్ నంబర్ 1098 24/7 పని చేస్తుందని, తక్షణ సాయం అందించడానికి ప్రధాన రైల్వే ప్లాట్‌ఫారమ్‌ల వద్ద రైల్వే చైల్డ్ లైన్‌లు నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ "ట్రాక్ చైల్డ్ పోర్టల్"ను కూడా ప్రారంభించిందని, అదృశ్యమైన, ఆచూకీ లభించిన పిల్లలను ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుందని, పోలీసు స్టేషన్‌లు, జువైనల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లకు లాగిన్‌లు ఇవ్వడం వల్ల అదృశ్యమైన పిల్లల గురించి సమాచారాన్ని పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారని, ట్రాక్ చైల్డ్ పోర్టల్‌లోని 'ఖోయా-పాయా'లో సమాచారం త్వరగా తెలుసుకునే వీలుందని, 'ట్రాక్‌చైల్డ్ పోర్టల్' 2024 సెప్టెంబర్ 2 నుంచి 'మిషన్ వాత్సల్య పోర్టల్'తో అనుసంధానించినట్లు కేంద్రమంత్రి తెలిపారు.మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 'మిషన్ వాత్సల్య' పథకాన్ని అమలు చేస్తుందని, భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) 2023లోని సెక్షన్ 137 (2) ప్రకారం పిల్లలను కిడ్నాప్ చేస్తే ఏడేళ్ల వరకు జైలు శిక్ష మరియు జరిమానా, భిక్షాటన కోసం పిల్లలను కిడ్నాప్ చేస్తే సెక్షన్ 139 (1) ప్రకారం పదేళ్ల కంటే తక్కువ కాకుండా కఠిన కారాగార శిక్ష, లేదా జీవితాంతం జైలు శిక్ష విధించవచ్చని కేంద్రమంత్రి పేర్కొన్నారు.మిషన్ శక్తి కింద మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 'శక్తి సదన్' ఇంటిగ్రేటెడ్ రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ హోమ్‌ని కలిగి ఉందని, ఆపదలో ఉన్న మహిళలకు, అక్రమ రవాణా బాధితులైన వారికి 'శక్తి సదన్' ఆశ్రయం కల్పిస్తుందని, అదేవిధంగా 'మిషన్ వాత్సల్య' కింద చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లు అక్రమ రవాణా చేయబడిన పిల్లల సహాయ, పునరావాస అవసరాలను చూసుకుంటాయని కేంద్ర మంత్రి తెలిపారు.నేషనల్ డేటాబేస్ ఆఫ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అఫెండర్స్, క్రైమ్ హిస్టరీ, వ్యక్తిగత వివరాలు మొదలైన వాటిని అందించే ట్రాఫికర్ పోర్ట్‌ఫోలియోను శోధించడానికి 'లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను సులభతరం చేసిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.2016 నుంచి 2022 వరకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల వారీగా అదృశ్యమైన పిల్లల వివరాలను విడుదల తెలియజేయగా, 2022లో ఏపీలో 4,813 మంది పిల్లలు అదృశ్యం కాగా, 4,192 మంది పిల్లల ఆచూకీ కనిపెట్టారు. దేశవ్యాప్తంగా బీహార్, చత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్, ఢిల్లీతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్లో పిల్లల అదృశ్యం కేసులు తక్కువగా ఉన్నట్లు కేంద్రమంత్రి లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.

## నేడు ఢిల్లీలో జాతీయ పురస్కారం అందుకోనున్న నవీన్ లొట్ల



**జంగారెడ్డిగూడెం)**

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన యువ దర్శకుడు నవీన్ లొట్ల స్వీయ రచన, దర్శకత్వం, ఎడిటింగ్ మరియు నిర్మాతగా గృహహింస,మహిళలపై దాడులు, ఆడబిడ్డలను అనాధలుగా వదిలేయడం, సమాజ జోక్యం ఇతివృత్తంగా రూపొందించిన " బి ఏ హ్యూమన్" లఘుచిత్రం 'సర్టిఫికెట్ అఫ్ స్పెషల్ మెన్షన్' గా ఢిల్లీ లోని జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ జస్టిస్ సి రామసుబ్రహ్మనియన్ నేతృత్వం లోని ఫుల్ కమిషన్ జ్యూరీ పరిశీలించి విజేతగా ఎంపికచేసిన నేపథ్యంలో పురస్కారం అందుకునేందుకు న్యూడిల్లీ రావలసిందిగా నవీన్ కమీషన్ నుండి ఆహ్వానం అందుకున్నారు.మార్చి 26,బుధవారం ఉదయం 11:00 గంటలకు న్యూడిల్లీ లోని ఐ ఎన్ ఏ, జీ పీ ఓ కాంప్లెక్స్, మానవ్ అధికార్ భవన్, రూమ్ నెంబర్ 207 లో జరిగే జాతీయ పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో పాల్గొని స్వీకరించవలసినదిగా జాతీయ మానవ హక్కుల సంఘం నవీన్ లొట్ల ను స్వాగతించారు. ఈ మేరకు పురస్కారం అందుకునేందుకు నవీన్ లొట్ల ఢిల్లీ వెళ్లారు. మానవ హక్కులపై సమాజాన్ని చైతన్య పరుస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం 2015 నుండి లఘు చిత్ర పోటీలను నిర్వహిస్తున్న క్రమంలో 2024 సంవత్సరంలో 303 లఘుచిత్రాలు ఎంట్రీగా నిలిచి పోటీపడగా నవీన్ లొట్ల లఘుచిత్రం విజేతల్లో ఎంపికయ్యింది

## ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రగిలించి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుంది



**నిడమర్రు(మార్చి 25):**

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రగిలించి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సిపిఐ శత వార్షికోత్సవాలు సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 వరకు సిపిఐ నిర్వహిస్తున్న ప్రసార జాత మంగళవారం నాడు నిడమర్రు మండలంలో పర్యటించింది. మండలంలో రాసూరు, నిడమర్రు, మందులపర్రు, భువనపల్లి, బావాయి పాలెం, క్రోవిడి గ్రామాలల్లోపర్యటించి ప్రధాన కూడలిల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మతోన్మాద చర్యలను ప్రజలందరూ ఐక్లమత్యంగా తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో నానాటికి పేదరికం పెరిగిపోతోందని, నిరుద్యోగం తాండవిస్తోంద ని,పెరిగిన నిత్యావసర ధరలతో దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాల ప్రజలను విడగొట్టి ప్రజల మధ్య విభేదాలను సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సిపిఐ ఆధ్వర్యంలో సంయుక్త భాషా రాష్ట్రాలను కాపాడుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ఎన్నికల సందర్భంగా తాను అధికారంలోకి వస్తే విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకు వస్తానన్న హామీ ఇచ్చి, విస్మరించారన్నారు.పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని రాయితీ రూపంలో కట్టబెట్టారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా విద్యారంగాన్ని కాషాయకరణకు మోడీ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల పండుగ జరుపుకుంటుందని తెలియజేశారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి ఎలాంటి సహకారం అందడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఐ శ్రేణులకు పిలుపుని చ్చారు.ఈ ప్రచార జాతాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు ఎఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ నిడమర్రు మండల నాయకులు మద్దాల సత్యనారాయణ నేలపూరి విష్ణు ఎడ్వర్డ్ చిన్ని, నన్నేటి నాగేశ్వరరావు బికేఎంయు నాయకులు తమరాని శ్రీనివాసు, రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి డి.శివకుమార్, జిల్లా నాయకులు కే క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల ధర్నా..

- కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయం..
- సిండికేట్ గా మారి కోకో రైతులను నిలువునా మోసగిస్తున్న కంపెనీలు..
- రైతుల వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..
- ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్..







**కొవ్వూరు (మార్చి 25) :**

కోకో గింజల కొనుగోళ్లను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కోకో కాయలు, కోకో గింజలతో నిరసన వ్యక్తం చేశారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు .ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.అన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం తగదన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర ఇవ్వడం లేదన్నారు. నష్టపోయి అప్పులు పాలవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయన్నారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కోకో గింజలను పచ్చళ్ళు పట్టుకోండి అంటూ కొన్ని కంపెనీల ప్రతినిధులు హేళన చేస్తూ రైతులను అవమానించడం దుర్మార్గమన్నారు. రైతులు ఎంతో కష్టపడి కోకో గింజలను ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు.కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలన్నారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు ఉప్పల కాశీ, నాయుడు లక్ష్మణరావు మాట్లాడుతూ కోకో రైతులను ప్రభుత్వం విధాల ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, జిల్లా నాయకులు కంకటాల బుద్ధుడు, సుభాష్ చంద్రబోస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర బాబు మాట్లాడుతూ కోకో రైతుల ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. ఆర్డీవోకు కోకో రైతులు వినతిపత్రం.. ధర్నా అనంతరం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కు కోకో రైతులు తమ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోకో రైతుల సంఘం నాయకులు ఆలపాటి శ్రీధర్, సంగీత నాగరాజు, ఆకుల మోహనరావు, బిక్కిన కృష్ణ, జి.శ్రీమన్నారాయణ, ఎం వి వి సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు. కొవ్వూరు, చాగల్లు, దేవరపల్లి,నిడదవోలు, గోపాలపురం, నల్లజర్ల మండలాల నుండి వివిధ మండలాల వచ్చిన కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# సిగ్గు లేకుండా ఇదేం పనిరా అబ్బాయిలూ.. నడిరోడ్డుపై అడ్డంగా బుక్కయ్యారుగా..!

హైదరాబాద్: హైదరాబాద్ కూకట్‌పల్లిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దాదాపు 1.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నడిరోడ్డుపై ఎలాంటి భయం లేకుండా అతడు గంజాయిని విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఏపీలోని విశాఖ నుంచి నగరానికి గంజాయిని తెప్పించి అసవరమైన వారికి ఆన్‌లైన్ వేదికగా అమ్ముతున్నట్లు పోలీసులు తెలిపారు.డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రత్యేకంగా నార్కొటిక్ టీమ్‌లు ఏర్పాటు చేసి వరుసగా దాడులు చేస్తోంది. అయినా గంజాయి చాప కింద నీరులా రాష్ట్రంలో ప్రవహిస్తోంది. గుట్టు చప్పుకుండా కాకుండా కొందరు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. కాలేజీ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా గంజాయిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులోనూ యువతే ఎక్కువగా ఈ చీకటి బిజినెస్ వైపు మొగ్గుచూపుతున్నారు. ఏపీ నుంచి ట్రైన్లు, ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో గంజాయిని తెప్పించి ఆన్‌లైన్ వేదికగా అవసరమైన వారికి గంజాయిని విక్రయిస్తున్నారు.తాజాగా.. ఇద్దరు యువకులు నడిరోడ్డుపై గంజాయితో పట్టుపడ్డారు. పట్ట పగలే గంజాయి విక్రయిస్తూ ఎస్‌వోటీ పోలీసులకు చిక్కారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఖూంటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వన్ సిటీ వద్ద ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతున్నట్లు ఎస్‌వోటీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. గంజాయితో ఉన్న ఇద్దరు యువకులను పట్టుకున్నారు. ఏపీలోని విశాఖ నుంచి గంజాయిని అక్రమంగా తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు నిందితులు జగన్మోహన్, అరుణ్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి వారి వద్ద నుంచి 1.3 కేజీల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు.తాము ఏపీ నుంచి అక్రమ మార్గంలో గంజాయిని తెప్పించి నగరంలోని యువతకు ఆన్‌లైన్, ఇన్‌స్టా వేదికలుగా అమ్ముతున్నట్లు వెల్లడించారు. చాలా కాలంగా ఈ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కువగా కాలేజీ యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గంజాయిని విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, యువత గంజాయికి బానిసలుగా మారటం కలవరపాటుకు గురి చేస్తోంది. గంజాయి సంస్కృతి పట్టణాల్లోనే కాకుండా పల్లెలకు కూడా విస్తరించింది. చాలా గ్రామాల్లో స్కూలుకు వెళ్లే పిల్లలు కూడా గంజాయికి బానిసలుగా మారుతున్నారు. గంజాయి మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు. తాజాగా.. ఎంఎంటీఎస్ ట్రైన్‌లో

# అటు ఎండలు.. ఇటు వర్షాలు.. తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం..



అమరావతి :తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది.

తెలంగాణలోని ఆ ప్రాంతాలకు అలర్ట్..

దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.సోమవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..

మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారా మరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9ఓజ, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8ఓజ, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ఓజ, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6ఓజ, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2ఓజ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలా ల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

# న్యూజిలాండ్‌లోని రివర్టన్ తీరంలో భారీ భూకంపం.. ప్రజలకు బిగ్ అలర్ట్..



న్యూఢిల్లీ : న్యూజిలాండ్‌లోని రివర్టన్ తీరంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. భూకంపం తీవ్రత 6.8గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ మేరకు యూఎస్‌జిఎస్ ప్రకటన విడుదల చేసింది. న్యూజిలాండ్ రివర్టన్ తీరంలో భారీగా ప్రకంపనలు వచ్చాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలెర్ట్ జారీ చేశారు. న్యూజిలాండ్‌లోని రివర్టన్ తీరంలో ప్రారంభంలో 7 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం సౌత్ ఐలాండ్ నైరుతి నుంచి 10 కిలోమీటర్ల (6.2 మైళ్ళు) లోతులో సంభవించిందని ఖూ+ూ తెలిపింది. ఇప్పటివరకు, ఈ ప్రాంతానికి ఎటువంటి సునామీ హెచ్చరిక జారీ చేయలేదు.. ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది..అయితే.. ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు తక్కువగా ఉన్నాయని యూఎస్‌జిఎస్ పేర్కొంది. భారీ భూకంపం నేపథ్యంలో న్యూజిలాండ్ విపత్తు అత్యవసర నిర్వహణ సంస్థ వెంటనే అప్రమత్తమైంది.. సునామీ వచ్చే అవకాశం ఉందా..? అని అంచనా వేస్తున్నట్లు తెలిపింది. భూకంప ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.. ఈ ప్రదేశంలో సునామీ ఏర్పడితే అది కనీసం ఒక గంట పాటు న్యూజిలాండ్‌కు వచ్చే అవకాశం లేదు.. అని ఏజెన్సీ పేర్కొంది.బలమైన అసాధారణ ప్రవాహాలు ప్రమాదాన్ని కలిగిస్తాయి.. కాబట్టి సౌత్‌ల్యాండ్, ఫియోర్డ్‌ల్యాండ్ ప్రాంతాల నివాసితులు బీచ్‌లు, సముద్ర ప్రాంతాలకు దూరంగా ఉండాలని నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అలర్ట్ జారీ చేసింది. 4,700 మందికి పైగా ప్రజలు భూకంపాన్ని అనుభవిం చారని ప్రభుత్వ భూకంప నిఘా సంస్థ జియోనెట్ తెలిపింది. గతంలో, 2011లో క్రైస్ట్‌చర్చ్‌లో 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా 185 మంది మృతి చెందారు.. ఖూ+ూ ప్రకారం, ప్రపంచంలో అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతాలలో ఇది ఒకటి. న్యూజిలాండ్‌లో, 3000 కి.మీ పొడవైన ఆస్ట్రేలియా-పసిఫిక్ ప్లేట్ సరిహద్దు మాక్వేరీ ద్వీపానికి దక్షిణం నుండి దక్షిణ కెర్మాడెక్ ద్వీప గొలుసు వరకు విస్తరించి ఉందని పేర్కొంది.1900 నుండి, న్యూజిలాండ్ సమీపంలో 7.5 కంటే ఎక్కువ తీవ్రతతో దాదాపు 15 సార్లు భూకంపాలు సంభవించాయి.. న్యూజిలాండ్‌లోనే నమోదైన అతిపెద్ద భూకం పం 1931లో వచ్చింది. 7.8 తీవ్రతతో హాక్స్ బే భూకంపం సంభవించింది.. ఇది 256 మంది ప్రాణాలను బలిగొంది.

# ఏపీలో రైతులకు శుభవార్త.. మొత్తం రూ.లక్షా 10వేలు సాయం, కీలక ప్రకటన

అమరావతి :ఏపీలోనిఅనంతపురం, సత్యసాయి, వైయస్సార్, ప్రకాశం జిల్లాల్లో అధికారులు ఇప్పటికే పర్యటించి వివరాలు సేకరిస్తున్నారన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. మిగిలిన ప్రాంతాల్లోనూ త్వరలోనే పంట నష్టాన్ని అంచనా వేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇన్‌పుట్ సబ్సిడీని రూ.25 వేల నుంచి రూ.35 వేలకు పెంచామని గుర్తు చేశారు. రైతులెవరూ అధైర్యపడొద్దు. ఆందోళన చెందొద్దు అన్నారు. అరటి రైతులకు హెక్టారుకు రూ.35 వేల మేర ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు మొక్కలు తిరిగి నాటేందుకు అదనంగా రూ.75 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు.పులివెందులలో అరటి రైతులున్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఇప్పుడు గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు. గత ఐదేళ్లూ గిట్టుబాటు ధర లేక అరటిరైతు నష్టపోయినా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగళ్లతో పంటనష్టపోయిన ప్రతి రైతునీ ఆదుకుంటామని చెప్పారు. ఈ మేరకు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనను విడుదల చేశారు.. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.'అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుంది. అరటి, మొక్కజొన్న, బొప్పాయి, వరి పంటలకు కొన్నిచోట్ల అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. గత అయిదేళ్లలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఒక్క ఏడాది కూడా ఆదుకోలేదు. నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు అకాల వర్షాలతో నష్టపోయి రోడ్డున పడ్డా పరిహారం అందించకుండా జగన్ రెడ్డి విలాసాల కోసం వేలకోట్లు వృధా చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందించి రైతులకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు' అన్నారు.'అరటి రైతులకు హెక్టారుకు రూ.35,000 మేర ఇన్ పుట్ సబ్సిడీ అందజేయడంతోపాటు మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేయడం జరుగుతుంది. మొత్తం రూ.1, 10, 000 వరకు సాయం అందుతుంది. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయి. అనంతపురం, సత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే అధికారులు పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలో ఎన్యూమరేషన్ ప్రక్రియ మొదలవుతుంది. రైతులు ఎవరూ అధైర్యపడవద్దు, ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం ప్రతి ఒక్క రైతుకూ అండగా నిలబడుతుంది' అన్నారు.'పులివెందులలో అరటి రైతులు ఉన్నారని జగన్ రెడ్డికి ఇప్పుడు గుర్తొచ్చారా? గిట్టుబాటు ధర లేక గత ఐదేళ్లలో అరటి రైతులు నష్టపోయినా జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించక పండించిన పంటను పులివెందులలో పశువుల దాణా కోసం ఉపయోగించిన ఘటనలు నువ్వు మరిచిపోయినా రైతులు మరిచిపోలేదు. జగన్ హయాంలో అరటి రైతులను ఆదుకోవడానికి ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు రూ.3 వేల కోట్లతో వైసీపీ రంగులు వేయడంపై చూపించిన శ్రద్ధలో ఒక వంతు కూడా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హెక్టారుకు ఇన్ పుట్ సబ్సిడీని రూ.25 వేల నుంచి రూ.35 వేలకు అందించిన విషయం జగన్ రెడ్డికి కనిపించలేదా?' అని ప్రశ్నించారు.

# స్కూటీపై మైక్ చేత పట్టి ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం..! ఎందుకో తెలిస్తే షాక్ అవుతారు

అమరావతి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గత, ప్రస్తుత ప్రభుత్వాలు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాయి. దీంతో గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇంకా కొన్ని చోట్లా ప్రైవేటు పాఠశాలల ధాటికి ప్రభుత్వ బడులు తట్టుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షించేందుకు ఒక ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారం చేపట్టాడు. తెనాలి రూరల్ మండలం సంగంజాగర్లమూడికి బట్టు వెంకయ్య బాటప్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం స్కూల్లో టీచర్ గా పనిచేస్తున్నాడు. సోషల్ స్టడీస్ బోధించే ఈ ఉపాధ్యాయుడు ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి తన వంతు సాయం చేయాలనుకున్నాడు. అప్పటి నుండి తన స్కూటర్ కు మైక్ ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల గురించి ప్రచారం చేస్తున్నాడు. గుంటూరు, బాపట్ల జిల్లాలోని పల్లెటూర్లలో ప్రతి రోజు తన చేతనైంత మేర ఈ ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడు. తన ప్రచారంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, కిట్స్, యూనిఫామ్స్ గురించి వివరిస్తున్నాడు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, వివిధ రకాల సౌకర్యాలు, గ్రామాల్లో సైతం ఉన్న భవనాలను గురించి కూడా తన ప్రచారంలో చెబుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న అపోహను తొలగించి వాటి పట్ల ఆదరణ పెంచేలా ఆయన ప్రచారం కొనసాగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ వాటి పట్ల తనకున్న బాధ్యతను మరింతగా ప్రజలకు వివరిస్తున్న ఉపాధ్యాయుడు పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని టీచర్లు కూడా విద్యార్థులు, వారి తల్లిడండ్రుల్లో అవగాహన కల్పిస్తే గవర్నమెంట్ బడులు మరింతగా సత్ఫలితాలు సాధిస్తాయంటున్నారు.

# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్.. ఇకపై ఉచితంగానే, ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్.. ఒక్క కండిషన్

అమరావతి : ఏపీలో పట్టణాల్లో వాణిజ్య సముదాయాలు, మాల్స్, మల్టీప్లెక్స్‌ల వద్ద పార్కింగ్ ఫీజుకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్ అమలు చేయనున్నారు. ఈ మేరకు పార్కింగ్ ఫీజ్ వసూలు చేయడాన్ని క్రమబద్ధీకరిస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. వాణిజ్య సముదాయాలు, మాల్స్, మల్టీప్లెక్స్‌లు పార్కింగ్ స్థలాల్లో 30 నిమిషాల వరకు ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని సోమవారం స్పష్టం చేసింది. మిగిలిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్స్‌లు, మాల్‌లలో వాహనాల పార్కింగ్ రుసుముల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రుసుముల్ని క్రమబద్ధీకరించి.. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేసింది. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఎలాంటి సందర్భంలో రుసుములు వసూలు చేయాలో నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపారు అధికారులు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం.. మొదటి



30 నిమిషాల వరకు పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని అధికారులు చెప్పారు.మల్టీప్లెక్స్‌లు, మాల్‌లలో ఒకవేళ 30 నిమిషాల నుంచి గంట వరకు వాహనాలను పార్కింగ్ చేస్తే.. ఆ మాల్స్, మల్టీప్లెక్స్‌లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే.. వారి దగ్గర నుంచి ఎలాంటి రుసుములు వసూలు చేయరు. ఒకవేళ బిల్లులు చూపించలేకపోతే.. అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గంటకుపైగా చేసిన పార్కింగ్‌పై వాహనదారులు సినిమా టికెట్, మిగిలిన బిల్లులు చూపించినా సరే ఉచితం.. రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. బిల్, సినిమా టికెట్ వంటి ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయొచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచించారు.

రెండు రోజుల కలెక్టర్ల సదస్సు

రెండు రోజుల పాటూ జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. సచివాలయంలో ఈ సదస్సును మంగళ, బుధవారాల్లో నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్లు సదస్సు ప్రారంభమవుతుంది. ఈసారి కలెక్టర్ల సదస్సు గతంలో కంటే భిన్నంగా జరగనుంది. ఇది వరకు ప్రతి ప్రభుత్వ శాఖకు సంబంధించి సాధించిన పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై కార్యదర్శులు ప్రజంటేషన్‌లు ఇచ్చేవారు. వాటిపై తమ జిల్లాల్లో పరిస్థితుల ఆధారంగా కలెక్టర్లు స్పందించేవారు. ఈసారి తమ జిల్లాల్లో ఆయా శాఖల్లో సాధించిన పురోగతి, లక్ష్యాలపై కలెక్టర్లే ప్రజంజేషన్ ఇవ్వనున్నారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ఎలాంటి రాత పరీక్షలేకుండానే ఇస్రోలో ఉద్యోగాలు పొందే ఛాన్స్.. ఇలా దరఖాస్తు చేసుకోండి




న్యూఢిల్లీ : బెంగళూరులోని ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఆధ్వర్యంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్.. విద్యార్థులకు అద్భుత అవకాశం ఇచ్చింది. ఇస్రోలో జూనియర్ రీసెర్చ్ ఫెలో, రీసెర్చ్ అసోసియేట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఎవరైనా ఏప్రిల్ 20, 2025వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలు ఈ కింద చెక్ చేసుకోండి.ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 23 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పోస్టులు 21, రీసెర్చ్ అసోసియేట్ పోస్టులు 02 ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే.. పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంఈ, ఎంటెక్, ఎంఎస్సీ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత విభాగంలో పని అనుభవం కూడా ఉండాలి. వయోపరిమితి కింద ఏప్రిల్ 20, 2025 నాటికి జూనియర్ రీసెర్చ్ ఫెలోకు 28 ఏళ్లు, రీసెర్చ్ అసోసియేట్‌కు 35 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 20, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంపికైతే జూనియర్ రీసెర్చ్ ఫెలోకు నెలకు రూ.37,000, రీసెర్చ్ అసోసియేట్‌కు నెలకు రూ.58,000 చొప్పున స్టైపెండ్ ఇస్తారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# ఇంటర్ పరీక్షల రద్దు నేపథ్యంలో సర్కార్ కీలక నిర్ణయం! ఇకపై అలా చేస్తే తాటతీసుడే..




గువాహటి : దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అస్సాం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం తీవ్ర ప్రకంపనలు పుట్టించాయి. మార్చి 21వ తేదీన జరగవల్సిన 11వ తరగతి మ్యాథమెటిక్స్ పరీక్ష పేపర్ లీక్ అయింది. ఈ వ్యవహారం బయటకు రావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. దీంతో మార్చి 24 నుంచి ఈ నెల 29 వరకు జరిగే మొత్తం 36 సబ్జెక్టుల పరీక్షలన్నిటినీ రద్దు చేసినట్లు విద్యా శాఖ మంత్రి రనోజ్ పెగు ప్రకటించారు.కాగా హయ్యర్ సెకండరీ ఫస్ట్ ఇయర్ పరీక్షలు మార్చి 6న ప్రారంభమై మార్చి 29 వరకు కొనసాగాల్సి ఉంది. షెడ్యూల్ చేసిన పరీక్షకు ఒక రోజు ముందు గణిత పత్రం లీక్ అయింది. ప్రశ్నాపత్రం లీక్, ప్రోటోకాల్ ఉల్లంఘన కారణంగా ఫస్ట్ ఇయర్ పరీక్షలు 2025 (మార్చి 24 నుంచి 29 వరకు) మిగిలిన అన్ని సబ్జెక్టులు రద్దు చేస్తున్నాం అని అని విద్యా శాఖ మంత్రి రనోజ్ పెగు తన ట్విటర్ ఖాతా పోస్ట్‌లో తెలిపారు. పరీక్షల కొత్త షెడ్యూల్‌కు సంబంధించి తదుపరి చర్యలను సోమవారం జరిగే బోర్డు సమావేశంలో నిర్ణయిస్తామని ఆయన అన్నారు. అంతేకాకుండా 11వ తరగతి గణిత ప్రశ్నపత్రాల సీల్‌ను నిర్ణీత సమయానికి ముందే పగలగొట్టి, లీక్‌కు దారితీసిన కారణంగా అస్సాం రాష్ట్ర పాఠశాల విద్యా బోర్డు 10 జిల్లాల్లోని 15 ప్రైవేట్ పాఠశాలల అనుబంధాన్ని సస్పెండ్ చేసింది. నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు పాఠశాలలపై కూడా చర్యలకు ఉపక్రమించినట్లు మంత్రి పెగు తెలిపారు. ఈ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 11వ తరగతి విద్యార్థుల అడ్మిషన్లను కూడా నిషేధించినట్లు పెగు వివరించారు. అంతేకాకుండా ఇకపై ఎవరైనా లీకేజీలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు.పరీక్షల నియంత్రణాధికారి (ఇన్-ఛార్జ్) రంజన్ కుమార్ దాస్ జారీ చేసిన ూూజుదీ ఉత్తర్వు ప్రకారం పాఠశాలల ఇన్స్పెక్టర్లు, లీడ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ గణిత ప్రశ్నాపత్రం చేరింది. మార్చి 20న పరీక్షకు ఒకరోజు ముందు సీలు చేసిన ప్రశ్నాపత్ర ప్యాకెట్లను తెరిచినట్లు తెలుస్తోంది. అయితే ఈ పరీక్ష మార్చి 21 రెండవ సెషన్‌లో జరగాల్సి ఉంది. మిగిలిన పరీక్షలలో ప్రశ్నాపత్రాల లీకేజీ జరగలేదు అనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. ఎందుకంటే మిగిలిన సబ్జెక్టుల ప్రశ్నాపత్రాలన్నీ పరీక్ష జరుగుతున్న అస్సాంలోని ఆయా సంస్థల ఆధీనంలో ఉన్నాయని అన్నారు. అందువల్ల మార్చి 24 నుంచి మార్చి 29 వరకు జరగాల్సిన హయ్యర్ ఎడ్యుకేషన్ ఫస్ట్ ఇయర్ పరీక్ష మిగిలిన అన్ని సబ్జెక్టులను రద్దు చేసినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. లీకేజీ వ్యవహారంలో 18 సంబంధిత విద్యా సంస్థలపై కేసులు నమోదు చేసినట్లు దాస్ తెలిపారు. అయితే అన్ని చోట్ల ప్రశ్నపత్రాలను లీక్ చేశారని అనుకోవట్లేదు. బహుశా ఒకటి లేదా రెండు కేంద్రాలు మాత్రమే ప్రశ్నపత్రాలను లీక్ చేసి ఉండవచ్చు. అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసుల దర్యాప్తు తర్వాత నిందితుల వివరాలు వెల్లడిస్తామని ఆయన అన్నారు. కాగా గత వారం అస్సాంలోని బార్పేట జిల్లాలో 9వ తరగతి ఇంగ్లీష్ వార్షిక పరీక్ష ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో లీక్ కావడంతో దానిని రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# అనాథలకు ఫ్రీగా ఐపీఎల్ మ్యాచ్-ఆంధ్రా క్రికెట్ సంఘం దాతృత్వం..!



అమరావతి :ఆంధ్రా క్రికెట్ సంఘం మరోసారి తన దాతృత్వం చాటుకుంది. ఐపీఎల్ మ్యాచ్ చూడాలనే అనాథ పిల్లల కోరిక తీర్చింది. అయితే వేలకు వేలు టికెట్లు కొని కాదు.. ఉచితంగానే వారు ఐపీఎల్ మ్యాచ్ తిలకించేందుకు సాయం చేసింది. ఇందుకోసం ఆంధ్రా క్రికెట్ సంఘం తన సొంత నిధుల్లో నుంచి 30 ఐపీఎల్ టికెట్లు కొనుగోలు చేసి మరీ వారికి ఐపీఎల్ మ్యాచ్ చూపించింది. ఈ అరుదైన ఘటనకు విశాఖలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికైంది.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అధ్యక్షుడిగా ఉన్న ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఉన్న విశాఖపట్నం స్టేడియంలో నిన్న ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ చూడాలని భావించిన 30 మంది అనాథల కోరిక తెలుసుకున్న ఆంధ్రా క్రికెట్ సంఘం తామే టికెట్లు కొనేందుకు ముందుకొచ్చింది. వాస్తవానికి ఐపీఎల్ ఫ్రాంచైజీలను అడిగితే ఉచితంగానే వీరికి పాసులు ఇప్పించే వీలుంది. అయినా టికెట్లు కొని మరీ అనాథలకు ఐపీఎల్ మ్యాచ్ చూడాలన్న కోరిక తీర్చింది.వైజాగ్ లోని పాపా హెూమ్ అనాథ శరణాలయానికి 30 టికెట్లు తన సొంత నిధులతో కొని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందించింది. మ్యాచ్ ను వీక్షించేందుకు విచ్చేసిన చిన్నారులకు ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎసిఎ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కావాల్సిన సదుపాయాలు దగ్గరుండి చూశారు. కాసేపు వారితో సరదాగా కబుర్లు చెప్పారు. తమకు మ్యాచ్ చూసే అవకాశం కల్పించిన ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆ చిన్నారులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# రూ. 50,000 రుణాలపై బ్యాంకులకు ఆర్బీఐ తాజా ఆదేశాలు- గోల్డ్‌కు మినహాయింపు




న్యూఢిల్లీ : చిన్న రుణ మొత్తాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నిర్ణయాలను తీసుకుంది. 50,000 రూపాయల వరకు ఉండే చిన్న రుణ మొత్తాలపై అధిక ఛార్జీలను విధించకూడదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ప్రాధాన్యత రంగాలు- ప్రత్యేకించి చిన్న మొత్తాల రుణాలపై దీన్ని వర్తింపజేసింది.50,000 రూపాయల వరకు ఉన్న ప్రాధాన్యత రంగ రుణాలకు సంబంధించిన లేదా తాత్కాలిక సేవా ఛార్జీలు గానీ,ఇతర తనిఖీ ఛార్జీలు విధించకూడదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఆర్థిక భారం నుండి చిన్న మొత్తాల రుణగ్రహీతల హక్కులను పరిరక్షించడం, ఈ పాలసీని మరింత సరళీకరించడంలో భాగంగా ఈ మేరకు ఈ నిర్ణయాన్ని తీసుకుంది.50 వేల రూపాయల వరకు ఉన్న ప్రాధాన్యత రంగ రుణాలపై ఎలాంటి లోన్-సంబంధిత తాత్కాలిక సేవ ఛార్జీలు/తనిఖీ ఛార్జీలు ఇకపై ఉండబోవని తెలిపింది. తాజా ఆదేశాలు- ఏప్రిల్ 1వ తేదీ నుంచి అంటే.. 2025- 2026 ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచి అమలులోకి వస్తాయి.ప్రాధాన్యత రంగ రుణాల కింద బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల నుండి తీసుకున్న బంగారు ఆభరణాలకు ఈ ఉత్తర్వులు వర్తించవు. వాటిని మినహాయించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. వ్యాపార కార్యకలాపాల కోసం 50,000 రూపాయల వరకు తీసుకునే వాళ్లు, రైతులు, బడుగు-బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందజేయడాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించినట్లు వివరించింది.ఈ కొత్త పీఎస్ఎల్ మార్గదర్శకాల వల్ల బ్యాంకుల జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తోన్నాయి. ఈ గైడ్‌లైన్స్ ప్రకారం- ఒక ఆర్థిక సంవత్సరం త్రైమాసికం ముగిసిన 15 రోజుల్లో, ఆర్థిక సంవత్సరం ముగిసిన నెల రోజుల్లోగా ఈ పీఎస్ఎల్ రుణాలకు సంబంధించిన సమగ్ర డేటాను ఆర్బీఐకి అందజేయాల్సి ఉంటుంది.ఫలితంగా పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని చెబుతున్నారు. జాతీయ, ప్రైవేట్ సెక్టార్‌లో కార్యకలాపాలను కొనసాగిస్తోన్న బ్యాంకులు తాము అమలు చేస్తోన్న రుణాల మంజూరు వ్యవస్థపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిఘా మరింత మెరుగుపడినట్టవుతుం దని అంటున్నారు.

# ఇంటర్వెల్, లంచ్ మాత్రమే కాదు.. ఏపీ పాఠశాలల్లో మరో బ్రేక్ కూడా..



అమరావతి :ఏపీలోని పాఠశాలల్లో ఇంటర్‌వెల్, లంచ్ బ్రేక్ మాత్రమే కాదు.. అదనంగా మరో బ్రేక్ రానుంది. అదే వాటర్ బెల్. వేసవిలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మార్నింగ్ 8.45 గంటలకు ఒకసారి.. 10.50 గంటలకి రెండోసారి.. 11.50 గంటలకు మూడోసారి బెల్ మోగించి.. ఐదు నిమిషాల చొప్పున స్టూడెంట్స్ మంచి నీళ్లు తాగేందుకు బ్రేక్ ఇవ్వనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. వేసవి ప్రణాళికపై విపత్తుల నిర్వహణ, వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు౫% ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలని యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వేసవిని ఉంచుకుని తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో చాలా ప్రాంతాల్లో పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. డ్రోన్లతో పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీ ఇంటర్ లో కీలక మార్పులు-ఎన్సీఈఆర్టీ సిలబస్-ఒక్క మార్కు ప్రశ్నలు..!



అమరావతి : ఏపీలో ఇంటర్ మీడియట్ విద్యలో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం అంటే 2025-26 నుంచి ఈ మార్పుల్ని అమలు చేసేందుకు ఇంటర్ బోర్డు సిద్ధమవుతోంది. ఈ మేరకు కాలేజీలకు సమాచారం కూడా ఇచ్చింది. ముఖ్యంగా సిలబస్ తో పాటు పరీక్షల విధానంలోనూ పెను మార్పులు చేస్తోంది. దీంతో ఇంటర్ ఫస్టియర్ చదివే విద్యార్థులకు ఎన్సీఈఆర్టీ సిలబస్ అందుబాటులోకి రానుంది. అలాగే పరీక్షల్లో ఒక్క మార్కు ప్రశ్నలు రాబోతున్నాయి.ఇంటర్ లో మ్యాథ్స్ పేపర్ ఇప్పటివరకూ 75 మార్కుల చొప్పన ఏ,బీగా 150 మార్కులకు ఉండగా దీన్ని కలిపేసి 100 మార్కుల పేపర్ గా మార్చారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ ఇప్పటివరకూ 60 మార్కుల చొప్పన ఉండగా... వీటిని 85 మార్కులకు పెంచారు. ఫస్టియర్ లో 15, సెకండియర్ లో 15 మార్కులు ప్రాక్టికల్స్ కు కేటాయించారు. బైపీసీ విద్యార్థులకు బోటనీ, జువాలజీ కలిపి బయోలజీపేపర్ గా మారబోతోంది. ఇందులో బోటనీ 43 మార్కులు, జువాలజీ 42 మార్కులు కలిపి మొత్తం 85 మార్కులకు పేపర్ ఇస్తారు. సీఈసీ విద్యార్థులకు కామర్స్, అకౌంటెన్సీ కలిపి 50 మార్కుల పేపర్ ఉంటుంది.సైన్స్ గ్రూపులకు ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. అలాగే ఇంగ్లీష్ కామర్స్ లో అకౌంటెన్సీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల పేపర్లలోనూ నాలుగు సెక్షన్లు ఉంటాయి. ఇక అన్ని పేపర్లలోనూ ఒక మార్కు ప్రశ్నలు రాబోతున్నాయి. వీటిలో మ్యాథ్స్ లో సెక్షన్ ఏలో 1 మార్కు ప్రశ్నలు 12 ఇస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీలో 9 చొప్పన ఇస్తారు. 2 మార్కుల ప్రశ్నలు మ్యాథ్స్ లో 10 ఛాయిస్ లేకుండా ఇస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీలో రెండు మార్కుల ప్రశ్నలు 14 చొప్పన ఇస్తారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మూడు పేపర్లలోనూ 4, 8 మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉంటుంది. బయోలజీలో బోటనీలో 5, జువాలజీలో 4 ఒక్క మార్కు ప్రశ్నలు ఇస్తారు. రెండు మార్కుల ప్రశ్నలు ఇరు విభాగాల్లోనూ కలిపి 14 ఉంటాయి. మిగతా ప్రశ్నలు 4, 8 మార్కులవి ఉంటాయి. ఆర్ట్స్ లో పాలిటిక్స్, హిస్టరీ, ఎకనామిక్స్ లో పదేసి ఒక్క మార్కు ప్రశ్నలు ఇస్తారు. రెండు మార్కుల ప్రశ్నలు 15, హిస్టరీలో నాలుగు మార్కులకు మ్యాప్ ఇస్తారు. కామర్స్, అకౌంటెన్సీ కలిపి 8 ఒక్క మార్కు ప్రశ్నలుంటాయి. ఇంగ్లీష్ లో ఒక్క మార్కు ప్రశ్నలు 34, అర్థమార్కు ప్రశ్నలు 32 ఇస్తారు. ఏప్రిల్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాబోతున్నాయి.

# AP's Vizag Stadium Produces Blockbuster IPL Game!



...The ongoing season of the Indian Premier League started off on a rather uninteresting note. The first game was a straightforward win for RCB followed by an insane run fest by SRH who swept away Rajasthan. And then, the hyped Mumbai vs Chennai game was a silent burner.However, ironically enough, the Vizag Stadium, which has been looking for representation in the IPL for a long time now has produced the best game of the season so far.After Delhi Capitals picked Vizag stadium as their home ground for the first two matches this season, the international stadium here hosted its first game today. Delhi faced Lucknow in this game and it was a super interesting game that had ebs and flows from start to finish.First, Lucknow got to 209 runs and set a target of 210 to Delhi. In response, Delhi started on disaster note by losing 4 wickets in the powerplay. But this was when the real deal started as Delhi fought their way back into the game in the closing stages.Courtesy of a super strong finish to their innings, Delhi could somehow miraculously got back in the game in the final six overs. Ashutosh Sharma was the star of the show with his quick fire 66. He was fiercely supported by young Vipraj who got to 39 off just 15.In the final over, Delhi needed just 6 runs from 6 balls but the issue was that they had just 1 wicket in hand. This was when Ashutosh scripted remarkable six and won the game for Delhi.From not having representation in the IPL, the Vizag stadium when on to deliver the most intense and interesting game of the tournament this year. IPL has well and truly arrived with this game today.

# Ashutosh Sharma's Stunning Comeback

The Indian Premier League (IPL) stands as a monumental stage for local talent to shine in the limelight of cricket's most prestigious league event. Amid this grandeur, the tale of Ashutosh Sharma unfolds, capturing the essence of determination and skill. Last season, donning the jersey of Punjab Kings, Sharma left an indelible mark with his exceptional performance. However, in a turn of events that left many surprised, he was acquired by Delhi for a rather modest sum of ?3.8 crore this year, raising questions about his potential as a consistent performer. Amid skepticism about his ability to replicate his previous season's success, Sharma proved his detractors wro ng in a stunning display of cricketing prowess. Playing for Delhi against Lucknow, his performance was nothing short of spectacular, turning the tide in favor of his team when all seemed lost. With Delhi struggling at 65-5, Sharma's entrance to the crease was a game-changer.

Ashutosh Sharma's Spectacular Comeback

Starting cautiously, Sharma was at 20 runs from 20 balls, and the victory seemed to be in Lucknow's grasp. However, Sharma's game took a dramatic turn as he accelerated, scoring 66 runs off just 31 balls. His phenomenal batting in the last 11 balls, where he scored 46 runs, snatched the victory from Lucknow, making it a memorable win for Delhi. This performance not only salvaged the game but also solidified Sharma's reputation as a formidable batsman capable of turning games around.The social media world is now abuzz with talk of Sharma's heroic innings, acknowledging his critical role in Delhi's unexpected triumph. His aggressive batting and ability to perform under pressure have earned him widespread acclaim and admiration from cricket enthusiasts and experts alike.This remarkable turnaround in the game has sparked discussions about Sharma's future prospects, including the possibility of him donning the Indian national T20 team's colors. With his demonstrated skill and composure on such a significant stage, Sharma seems poised for greater achievements in his cricketing career.In conclusion, Ashutosh Sharma's journey in the IPL highlights the unpredictable nature of cricket, where a single innings can redefine an athlete's career. His exceptional performance against Lucknow not only secured a win for Delhi but also reinstated his status as a valuable player in the league. As Sharma continues to showcase his talent, he remains a promising figure for the future of Indian cricket.

# Woman Leaps from Moving Train to Escape Attack

In a shocking incident that highlights the escalating concern for women's safety on public transportation, a 23-year-old woman was forced to leap from a moving train to evade a rape attempt by a 25-year-old man. This distressing event has reignited discussions around the security measures in place for female passengers, particularly in scenarios where they find themselves alone. The incident took place around 8.15 p.m. near Gundlapochampally, leading to the woman sustaining severe injuries. The day following this harrowing experience, she reported the ordeal to the Gover nment Railway Police.The victim, employed in the private sector and hailing from Anantapur, had journeyed to Secunderabad from Medchal to repair her mobile phone's display. Following the repair, she boarded the 7.15 p.m. train for her return trip, choosing to sit in the ladies' compartment for what she believed would be a safe journey back home.



However, after the departure of two female passengers, she found herself alone, and it was then that the assailant made his move, prompting her desperate escape.Passers-by who witnessed the young woman's fall rushed her to Secunderabad Gandhi Hospital, where she received immediate medical attention. Chandana Deepti, the Superintendent of Police for the Government Railway Police, visited the victim and confirmed that her condition had stabilized. Despite the lack of CCTV footage to aid in the identification of the attacker, the police remain determined to apprehend him. Four dedicated teams have been deployed in the search for the perpetrator, buoyed by the victim's assertion that she could recognize the man if confronted with him again.This incident has not only raised serious questions about the safety of women and girls traveling on trains but also underscored the crucial need for enhanced security measures across all forms of public transportation. The absence of CCTVs in this case has notably hindered the police's efforts to quickly identify and capture the assailant, highlighting a significant gap in the current security infrastructure. As the police continue their search for the 25-year-old male suspect, the community and authorities alike are reminded of the pressing challenge of ensuring the safety and security of all passengers, especially women traveling alone.

# Indian Woman Arrested for Racist Abuse on UK Train

A woman of Indian descent found herself in legal trouble in the UK for racially abusing another passenger on a train. In a strange twist, she adopted a strong British accent to tell the individual, apparently from Tunisia, to "go back to his own country." This incident was filmed, showcasing the woman's attempt to assert herself as British, despite her Indian origins, while engaging in clear racist behavior.The video, which soon went viral, captures the woman's bold discrimination and her efforts to disguise her prejudice with a British identity. This act of racism quickly sparked outrage on social media, where users criticized her for her hypocrisy. Many highlighted the irony of an Indian immigrant, likely influenced by a caste-based sense of superiority, attacking another immigrant with racist remarks. The episode amplified discussions on the ingrained caste mentality that some Indians carry with them, even after settling abroad.Her actions not only led to widespread condemnation but also resulted in her arrest, underscoring the serious consequences of publicly expressing such bigotry. The incident serves as a stark reminder of the persistence of prejudiced attitudes among individuals, regardless of their own background or the country they reside in. The notion that some Indians abroad might harbor and display a sense of superiority, while maintaining caste-based prejudices, was also heavily criticized.Interestingly, social media reactions also delved into the absurdity of a second-generation British Indian commanding another immigrant to leave the country. This situation highlighted the complex dynamics of identity, racism, and immigration in a globalized world. The woman's attempt to appear more British than her victim, especially in her manner of speaking, was seen as an embarrassing attempt



to distance herself from her own heritage while oppressing another minority.Ultimately, this woman became a subject of mockery for her failed attempt to assert a false British identity and for her public display of racism. Her actions, performed in full view of the camera, demonstrated a brazen confidence that she would face no repercussions. However, her subsequent arrest proved otherwise, offering a harsh reality check for individuals who believe they can freely express prejudiced views without consequence.The irony of the situation was not lost on observers, as the woman, by pretending to be more British, ended up facing legal action for her racist tirade against a fellow immigrant. Her case has underscored the enduring issue of racism and the need for a more inclusive society that rejects such divisive attitudes. As this incident vividly illustrates, prejudice and racism find no safe harbor, even among those who might themselves be victims of discrimination in other contexts.

# Delhi HC: False Promise of Marriage Not a Legal Defense

In a recent ruling by the Delhi High Court, Justice Swarana Kanta Sharma made it clear that a man's false promise of marriage cannot be used as a shield from legal consequences. The case in question involved a plea to quash a rape charge against a man who is accused of deceiving a woman by engaging in a physical relationship under the guise of a future marriage, only to later renege on his promise. This decision was made amidst discussions on the responsibilities and expectations placed on women within the judicial system, particularly in cases involving promises of marriage.The judge dismissed the notion that the woman, being older and presumably more experienced, should have foreseen the potential for such difficulties in the relationship. Such an argument, the court noted, stems from a deeply ingrained patriarchal and misogynistic mindset. Instead, the focus was placed on the accused's actions and the allegations against him. Justice Sharma emphasized that allowing the case to be dismissed without a thorough trial would undermine the severity of the accusations and the need for a comprehensive legal examination.The man, who was a colleague of the woman, initially established a friendship with her before progressing to a romantic relationship, underpinned by a promise of marriage. Over the course of three years, from 2018 to 2021, he dissuaded her from




considering other marriage prospects and maintained a physical and financial relationship with her, benefiting from her financially. When he eventually reneged on his promise to marry and refused to return the money she had given him, she took legal action against him. The court refuted the defense's argument that the physical relationship was mutual and consensual, highlighting the exploitation and deception involved.This ruling underscores the court's refusal to uphold arguments that shift the burden of predicting and preventing marriage-related problems onto women. It reaffirms the judiciary's commitment to addressing and rectifying instances of deceit and manipulation, especially in cases where false promises are used to exploit individuals. The insistence on a full trial reflects the legal system's dedication to thoroughly investigating such serious allegations, ensuring justice is served based on the merits of the case rather than outdated societal norms.

# Canada Accuses India and China of Interfering in Upcoming Elections



Amid heightened diplomatic frictions between India and Canada, allegations have emerged from Ottawa accusing both India and China of potentially meddling in Canada's forthcoming general elections. This isn't the first instance of such claims; Canada has previously voiced concerns about foreign interference in its electoral processes. The recent remarks by Vanessa Lloyd, the Deputy Director of the Canadian Security Intelligence Service, have reignited these tensions. Lloyd pointed out the increasing use of artificial intelligence tools by hostile nations to disrupt Canada's democratic procedures, naming India and China as the primary culprits with both the capability and intent to intervene.The Indian and Chinese embassies in Ottawa have remained silent in response to these allegations. This silence is notable against the backdrop of Canada's history of asserting similar claims against foreign governments. To address these concerns, Canada established a commission to delve into foreign interference in its election processes. The findings of this commission were stark, especially regarding India. They suggested that the Indian government clandestinely provided financial support to leaders of three political parties during federal elections via intermediaries.The Indian Ministry of External Affairs has vehemently rejected these accusations, denouncing Canada's assertions as a breach of India's internal matters. This sharp rebuttal underscores the escalating tensions between the two nations, which have been exacerbated by the murder of Khalistani terrorist Nijjar in Canada in June 2023. Following Nijjar's death, Canadian Prime Minister Justin Trudeau implicated Indian agents, an accusation that New Delhi robustly refuted. These developments have strained diplomatic relations, with India accusing Canada of fostering illegal immigration and organized crime within its borders.As Canada navigates these complex international relations, the country is gearing up for an early election under the leadership of Prime Minister Mark Carney. The general elections are scheduled for April 28, marking a critical moment for Canada amidst ongoing disputes with India. This electoral period will not only test Canada's internal democratic resilience but also its diplomatic ties with India, as both countries continue to navigate the fallout from these allegations. The upcoming elections thus represent not just a domestic political milestone but also a significant point of international interest, given the backdrop of espionage accusations and strained diplomatic relations.

# Indian Green Card Holders In USA, Beware!

Under general circumstances, the green card is regarded as the most powerful residential option provided to Indians and other immigrants in the United States of America. Back in the day, securing a green card would mean a permanent shift to the United States and this was desired by many Indians.However, after the onset of the new Donald Trump administration in the United States, things are starting to change rather quickly, and several doubts are being raised about the prominence of the green card as well.It must be noted that the vice president of the United States JD Vance had also commented that having a green card does not necessarily mean a permanent residence option. He added that there could be a few logical and legal recourse regarding the same.Now it is being communicated that the United States immigration authorities have been intimated to go extra hard on all forms of visa workers. It is being communicated that even green card holders will have to undergo rigourous checking and questioning process upon their arrival in the United States from now on.Apparently, the immigration and visa department will continue to raise more questions for green card holders, H-1B, and F1 Visa holders if they travel abroad and return to the United States. It is reported that enhanced security arrangements are being put in place, even for




permanent residence of the country(immigrant population).On top of that Donald Trump is reportedly, contemplating the idea of imposing a ban on 43 countries from entering the United States. He is also likely to enhance the immigrant policy security choices. Things are not looking very promising for the Indian population in the United States under the Trump administration.

# Indian tech billionaire alleges that his wife cheated on him

These days, we are hearing many cases about men and women cheating, despite being in a healthy marriage. This phenomena has been in existence for the last few years, and it is becoming increasingly, these days.On this note, it is now being alleged that a tech billionaire in India has started to face repercussions over his troubled marriage with his wife, who is allegedly cheating on him.Reportedly, according to the version of the husband, Prasanna Sankar, co-founder of the $10 billion company Rippling, and Dhivya Sashidhar were married for ten years and have a nine-year-old son. Their marriage fell apart after Prasanna claimed that Dhivya had an affair with a man named Anoop. He allges that Anoop's wife gave him proof,



including messages and hotel bookings of this scenario.After this, Prasanna apparently filed for divorce in India, while Dhivya started divorce proceedings in the U.S. Later, Dhivya accused Prasanna of domestic violence, rape, and sharing private photos. Prasanna says these are false claims and that Singapore police found no proof against him.Their fight also involves their son as well. Prasanna says Dhivya took the child to the U.S. without permission to help her case. A U.S. judge later ruled that the child should be returned to him. Now, Prasanna claims he is hiding with his son because Chennai police are trying to arrest him based on Dhivya's complaints.Meanwhile, the wife Dhivya, who is in question here has also been making severe allegations about domestic violence against her husband. The situation is dillydallying between the two of them while serious allegations and charges are being made.This legal battle, happening in multiple countries, has gained a lot of public attention. Both sides tell different stories, and the case is still ongoing. It has to be seen which way the court and other governing bodies would react to this situation now.










# కుల్దీప్ యాదవ్‌ను క్రీజు నుంచి నెట్టేసిన పంత్..



....లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో పెద్దగా ఏమీ రాణించలేదు. తన మాజీ ఐపీఎల్ జట్టుతో ఆడుతున్న రిషబ్ పంత్ బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. తన కెప్టెన్సీ సమయంలో కొన్ని పెద్ద తప్పులు కూడా చేశాడు. ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ చివరి ఓవర్‌లో లక్నో సూపర్ సూపర్ జెయింట్స్ ను ఒక వికెట్ తేడాతో ఓడించింది.చివరి క్షణాల్లో మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా మారింది. ఈ క్రమంలో రెండు జట్లపై ఒత్తిడి ఉంది. వీటన్నింటి మధ్య రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్ స్టేడియంలో సరదాగా కనిపించారు. వారిద్దరికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో రిషబ్ పంత్ కుల్దీప్ ను క్రీజులో నుంచి తోస్తున్నట్లు కనిపిస్తోంది.లక్నో తరఫున రవి బిష్ణోయ్ 18వ ఓవర్ వేస్తున్నాడు. రవి బిష్ణోయ్ వేసిన ఓవర్ రెండో బంతిని కుల్దీప్ యాదవ్ కొట్టబోయాడు. కానీ ఆ బంతి వికెట్ కీపర్ రిషబ్ పంత్ చేతిలోకి వెళ్లింది. అతను స్టంప్స్ పైకి కొట్టడానికి ప్రయత్నించాడు. కానీ కుల్దీప్ క్రీజులోనే ఉన్నాడు. ఆ తర్వాత రిషబ్ పంత్ సరదాగా కుల్దీప్ ను క్రీజు నుంచి బయటకు నెట్టేసి వికెట్స్ పై ఉన్న బెయిల్స్ కింద పడేశాడు. ఇద్దరి మధ్య జరిగిన ఈ ఫన్నీ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. నికోలస్ పూరన్(75), మిచెల్ మార్ష్(72) చెలరేగి ఆడడంతో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ కు 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఢిల్లీ జట్టు మొదట్లో తడబడింది. కానీ ఈ ఉత్కంఠభరిత పోరులో చివరకు ఢిల్లీ మ్యాచ్ గెలిచింది. చివరి ఓవర్ లో అశుతోష్ శర్మ(66బి) సిక్సర్ బాదడంతో మూడు3బంతులుమిగిలిఉండగానేఢిల్లీ విజయం సాధించింది.

# ఈ మ్యాచ్ రిషబ్ పంత్ వల్లే గెలిచాం: అక్షర్ పటేల్

ఫ్యాన్స్ దీనిని అలవాటుగా మార్చుకోవాలని ఎందుకంటే తన కెప్టెన్సీలో ఇలాగే జరుగుతుందని ఐపీఎల్ మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పై ఒక వికెట్ తేడాతో ఉత్కంఠభరిత విజయం సాధించిన అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 209 పరుగులు చేసింది. ఢిల్లీ 65 పరుగుల వద్దే 5 వికెట్లను కోల్పోయింది. అయినా కూడా ఢిల్లీ జట్టు మూడు బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచింది.ఢిల్లీ క్యాపిటల్స్ విజయం తర్వాత అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. "మీరు దానికి అలవాటు పడాలి ఎందుకంటే నా నిర్ణయాలు హెచ్చు తగ్గులతో కూడి ఉంటాయి. ఇప్పుడు మ్యాచ్ గెలిచాం కాబట్టి ఎవరూ ఏమీ అనరు. స్టబ్స్ ను ఎందుకు బౌలింగ్ చేయించారని ఎవరూ అడగరు. పవర్ ప్లేలో 4 వికెట్లు కోల్పోయి మ్యాచ్ గెలవడం సాధారణంగా క్రికెట్ లో జరగదు కానీ నేటి కాలంలో క్రికెట్ చాలా మారుతోంది, కాబట్టి ఒకరు క్రీజులో ఉంటే చాలు. ఒక బౌలర్‌గా ఇదంతా ఒక మైండ్ గేమ్ అని నేను భావిస్తున్నాను. లక్నో ఆట తీరు ప్రారంభమైన తీరు చూస్తే.. పవర్ ప్లేలో మేము చాలా పరుగులు ఇచ్చాము. కానీ చివరి ఏడు ఓవర్లలో మేము వారిని అదుపు చేశాం. వేగం మాకు అనుకూలంగా మారింది. ఆటగాళ్లు కష్టపడి పరుగులను ఆపారు. మా సామర్థ్యాలు మాకు తెలుసు. మొదటి మ్యాచ్ ఒత్తిడిలో కూడా ఇలా ఆడినందుకు క్రెడిట్ విప్రజ్‌దే. అతను ఈ ప్రదర్శనను కొనసాగిస్తాడని నాకు నమ్మకం ఉంది." అని అక్షర్ పటేల్ అన్నాడు."ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ పెద్ద తప్పు చేసి గెలిచే మ్యాచ్ ను ఢిల్లీకి అప్పగించాడు. వాస్తవానికి చివరి ఓవర్లో ఢిల్లీ జట్టు గెలవడానికి కేవలం 6 పరుగులు మాత్రమే అవసరం. లక్నో తరఫున షాబాజ్ అహ్మద్ చివరి ఓవర్ వేశాడు. అశుతోష్ కాదు.. మోహిత్ శర్మ బ్యాటింగ్ ఎండ్ లో ఉన్నాడు. అటువంటి పరిస్థితిలో షాబాజ్ అద్భుతమైన ఫ్లైట్ బంతిని బౌలింగ్ చేశాడు. దానిని మోహిత్ ఆడలేకపోయాడు. ఈ బంతిని ఆడటానికి ప్రయత్నిస్తుండగా.. మోహిత్ తన కాలును ముందుకు చాపి క్రీజు నుంచి బయటకు వచ్చాడు. కానీ ఆ తర్వాత బంతి బ్యాట్ ముందు తిరిగింది. ఈ క్రమంలో రిషబ్ పంత్ మోహిత్ ను ఔట్ చేయడానికి మంచి అవకాశం లభించింది. కానీ పంత్ బాల్‌ను పట్టుకోలేకపోయాడు. మోహిత్ కు మంచి ఛాన్స్ లభించింది. ఈ మ్యాచ్ లో ఇదే అతిపెద్ద మలుపు. ఈ మ్యాచ్‌లో పంత్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. సున్నా పరుగులు చేసి ఔటయ్యాడు." అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.ఇంపాక్ట్ ప్లేయర్ అశుతోష్ శర్మ 31 బంతుల్లో అజేయంగా 66 పరుగులు చేయడంతో ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్ ను మూడు బంతులు మిగిలి ఉండగానే ఒక వికెట్ తేడాతో ఓడించింది. షాబాజ్ అహ్మద్ బౌలింగ్ లో అశుతోష్ సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. అశుతోష్ తన ఇన్నింగ్స్ లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు లక్నో బ్యాటర్లు నికోలస్ పూరన్(75), మిచెల్ మార్ష్(72) అర్ధ సెంచరీలతో చెలరేగడంతో 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ జట్టు ఒక వికెట్ తేడాతో విజయాన్ని సాధించింది.

# ఇళయరాజా - కీరవాణి కలయికలో స్వీట్ మెలోడీ

ప్రముఖ నటులు రాజేంద్ర ప్రసాద్, అర్చన (లేడీస్ టైలర్ ఫేం) జంటగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'షష్టిపూర్తి' సినిమా నుంచి లేటెస్ట్ గా వచ్చిన 'ఏదో ఏ జన్మలోదో' అనే సాంగ్ హృదయానికి హత్తుకునే మెలోడీగా నిలిచింది. ఈ పాట యువ జంట రుపేష్, ఆకాంక్ష సింగ్‌లపై షూట్ చేశారు. వారి ప్రేమకథలోని ఒక డిఫరెంట్ అనుభవం ఈ పాట ద్వారా హైలెట్ అయ్యింది. సినిమా సౌండ్‌ట్రాక్ విషయంలో ఇదో ప్రత్యేక మణిపూసలా నిలిచేలా తయారైంది.ఈ పాట విశేషం ఏంటంటే, సంగీత రంగంలో ఇద్దరు దిగ్గజాలు కలిసి పనిచేశారు. సంగీత ప్రపంచానికి మాస్ట్రోగా గుర్తింపు అందుకున్న ఇళయరాజా ఈ పాటకు మ్యూజిక్ కంపోజ్ చేయగా, ఆస్కార్ గ్రహీత ఎం.ఎం. కీరవాణి చక్కటి తెలుగు పదాలతో సాహిత్యం అందించారు. ఇళయరాజా ఇచ్చిన హాంటింగ్ ట్యూన్‌ను కీరవాణి భావనాత్మక పదాలతో అలంకరించడం ఈ పాటకు ప్రత్యేకతను తీసుకొచ్చింది.అణువణువూ భావోద్వేగాలతో నిండిన ఈ మెలోడీ, వినేవాళ్ల గుండెను తాకుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పాటకు నేపథ్యం కూడా ఆసక్తికరం. దర్శకుడు పవన్ ప్రభా చెప్పినట్లు, ఈ సినిమాలోని కథకు అనుగుణంగా ఓ ఎమోషనల్ పాట అవసరమైంది. అప్పుడే ఇళయరాజా గారు ఓ ప్రత్యేక పాట కోసం సిద్ధంగా ఉన్నారు అనే విషయం తెలిసి, వెంటనే ఆయనను సంప్రదించాడట. సాహిత్యపరంగా ఓ కొత్తదనం అవసరమవుతుందనుకుని కీరవాణిని సంప్రదించగా, తక్షణమే పల్లవిని సిద్ధం చేశారట. గాయని అనన్యా భట్ గొంతుతో ఈ పాటకు మరింత జీవం వచ్చింది.ఇటీవల తెలుగు సినిమాలో ఇలాంటి సంగీత సాహిత్య సమ్మేళనాలు అరుదుగా జరుగుతుండగా, 'షష్టిపూర్తి' సినిమా ద్వారా ఆ మధుర కదలికలు తిరిగి కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఓ కుటుంబ నేపథ్యంలో నడిచే ఈ చిత్రానికి ఇలాంటి పాటలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవే. కథనం ధోరణిలో సాగే ఈ ట్రాక్ సినిమాకే గుండె లాంటి పాత్రను పోషించనుంది. దానికి ఇళయరాజా, కీరవాణి లాంటి దిగ్గజుల కలయికతో వచ్చిన మెలోడీ మ్యూజిక్ మరింత ప్లస్ కానుంది.ఈ సినిమాలో సీనియర్ నటీనటులు కనిపించబోతున్నారు. చక్రపాణి ఆనంద, కాంతారా ఫేమ్ అచ్యుత్ కుమార్‌తో పాటు, ప్రభాస్ శ్రీను, చలాకి చంటి, మురళీధర్ గౌడ్, జబర్దస్త్ రామ్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమాకు బలంగా నిలిచే ఈ క్యాస్టింగ్ కుటుంబ కథాంశానికి నమ్మకాన్ని కలిగిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్, అర్చన ఎంతో కాలం తర్వాత ఓ ఫ్యామిలీ డ్రామాలో స్క్రీన్ షేర్ చేసుకోవడం ప్రేక్షకులకు కూడా ప్రత్యేకమైన అనుభూతిని కలిగించనుంది. సంగీతం, కథ, నటీనటుల పరంగా 'షష్టిపూర్తి' ఓ హార్ట్‌ఫుల్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతోందనే నమ్మకాన్ని ఈ పాట మరోసారి నిరూపించింది.



# ఎన్టీఆర్ డ్రాగన్ తరువాత.. లైన్ లోకి ఆ దర్శకుడే..



ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్‌లో క్రేజీ ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న తారక్‌కి ప్రస్తుతం వరుస ఆఫర్స్ వస్తున్నాయి. ఒకవైపు హృతిక్ రోషన్‌తో కలిసి బాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ వార్ 2 చేస్తున్నాడు. మరోవైపు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న డ్రాగన్ సినిమా కూడా అదే స్థాయిలో హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ రెండు సినిమాల తరువాత ఎన్టీఆర్ మరిన్ని కొత్త కాంబినేషన్స్ వెళ్లబోతున్నాడని ఇండస్ట్రీ టాక్.లేటెస్ట్ మరో క్రేజీ డైరెక్టర్‌తో ఎన్టీఆర్ కలవబోతున్నట్లు టాక్ వస్తోంది. డాక్టర్, జైలర్ వంటి బ్లాక్‌బస్టర్ మూవీస్‌తో మంచి పేరు తెచ్చుకున్న తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ఎన్టీఆర్ కోసం ఒక పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నాడట. ఇందులో మాస్, యాక్షన్, కామెడీ అంశాలు సమపాళ్లలో ఉండేలా కథను ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నెల్సన్ సినిమాలకు ప్రత్యేకత ఏమిటంటే.. సీరియస్ టోన్ ఉన్న కథలోనూ ఫన్ మూమెంట్స్‌ను బాగా మిక్స్ చేయడం.ఇది జైలర్ సినిమాతో ఇప్పటికే నిరూపించుకున్నాడు. ఇప్పుడు అదే ఫార్ములాతో ఎన్టీఆర్ కోసం ఓ రఫ్ మాస్ క్యారెక్టర్‌ను డిజైన్ చేస్తున్నారట. ఈ సినిమా టైటిల్ విషయంలో తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కు రాక్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్‌కి తగ్గట్టుగా, పాన్ ఇండియా ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా ఉండే టైటిల్ కావాలని దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు.అయితే ఈ ప్రాజెక్టు ఎన్టీఆర్ నీల్ సినిమా తరువాత ఉండనున్నట్లు తెలుస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి భారీ బడ్జెట్‌తో రూపొందించబోతున్నాయి. ఇప్పటికే నాగ వంశీ చర్చలు పూర్తి చేసుకుని నెల్సన్‌తో ప్రాజెక్ట్ ఫైనల్ చేశారట. ఈ ఏడాది చివర్లో ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించి, 2026లో సినిమా సెట్స్‌పైకి వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇది పూర్తిగా మాస్, యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉండనుందని, ఎన్టీఆర్ అభిమానులకు ఇది మరో విజువల్ ట్రీట్ అవుతుందని టాక్.వార్ 2, డ్రాగన్ వంటి రెండు భారీ ప్రాజెక్టుల తర్వాత తారక్ చేసిన తరువాతి సినిమా ఇది కావడంతో, దీనిపై అంచనాలు భారీగా ఉంటాయి. పైగా నెల్సన్ మాస్ టేకింగ్‌తో కలిసే ఈ కాంబినేషన్ పక్కా హిట్ కాంబోగా మారే ఛాన్స్ ఉంది. రాక్ టైటిల్ ఎనౌన్స్‌మెంట్ అధికారికంగా వచ్చే వరకు ఇంకా స్పష్టత రానప్పటికీ, ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది.

# గజిని లాంటి కథతో మదరాసి..?

కోలీవుడ్ లో వరుస సక్సెస్ ఫుల్ సినిమాలతో స్టార్ డం కొనసాగిస్తున్నాడు శివ కార్తికేయన్. అమరన్ తో లాస్ట్ ఇయర్ సూపర్ హిట్ అందుకున్న శివ కార్తికేయన్ ప్రస్తుతం పరాశక్తి, మదరాసి సినిమాలు చేస్తున్నారు. పరాశక్తి సినిమా సుధ కొంగర డైరెక్షన్ లో తెరకెక్కుతుంది. పీరియాడికల్ మూవీగా రాబోతున్న ఆ సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా నటిస్తున్నారు.ఇక మురుగదాస్ డైరెక్షన్ లో హై యాక్షన్ ఎంటర్టైనర్ గా మదరాసి వస్తుంది. ఈ సినిమాలో కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుంది. కొన్నాళ్లుగా అసలేమాత్రం ఫాం లో లేని డైరెక్టర్ మురుగదాస్ ఓ పక్క సల్మాన్ ఖాన్ తో సికందర్ సినిమా చేశాడు. ఆ సినిమా ఈ మంత్ ఎండింగ్ కి రిలీ అవుతుంది. ఇక ఆ సినిమాతో పాటు మదరాసి సినిమా కూడా భారీ అంచనాలతో వస్తుంది. మదరాసి టీజర్ తోనే సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాడు మురుగదాస్.ఐతే కోలీవుడ్ మీడియా వర్గాల సమాచారం ప్రకారం మదరాసి సినిమా కథకు మురుగదాస్ సూపర్ హిట్ సినిమా గజినీకి దగ్గర పోలికలు ఉంటాయని అంటున్నారు. గజినీ కథకు మదరాసికి ఏంటి సంబంధం అంటే హీరో క్యారెక్టర్, యాక్షన్ అంశాలు ఇవన్నీ గజినీ సినిమా తరహా ఉంటాయట. ఐతే గజినీ లాంటి సినిమా అంటే మళ్లీ మురుగదాస్ మూస ధోరణే అనుకునే వారే ఉన్నారు.కానీ శివ కార్తికేయన్ మార్క్ చూపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇక సినిమాలో సప్త సాగరాలు దాటి రుక్మిణి వసంత్ నటించడం కూడా సినిమాకు ప్లస్ అవుతుంది. ఇప్పటికే అమ్మడికి సౌత్ లో క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక మదరాసితో తమిళ ఆడియన్స్ ని అలరించబోతుంది.శివ కార్తికేయన్ ప్రతి సినిమా ఒక దానికి మించి మరొకటి అన్నట్టుగా ఉంది. మురుగదాస్ తో చేస్తున్న ఈ సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని అంటున్నారు. అమరన్ హిట్ తో స్ట్రాంగ్ ఇంపాక్ట్ చూపించిన శివ కార్తికేయన్ ఈ మదరాసితో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి. మురుగదాస్ కూడా కొన్నాళ్లుగా చాలా వెనకబడి ఉన్నాడు. మదరాసితో తిరిగి ఫాం లోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మురుగదాస్ కే కాదు శివ కార్తికేయన్ కు తెలుగులో సూపర్ ఫ్యాన్స్ ఉన్నారు. అందుకే మదరాసికి తెలుగు రాష్ట్రాల నుంచి ఫ్యాన్సీ ఆఫర్లు వస్తున్నాయని టాక్.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM